<u>**ఇంటిగ్రేటెడ్ పాఠశాల కంచి కామకోటి పీఠం**</u>

<u>**నియమ నిబంధనలు**</u>

<u>**తల్లిదండ్రులు కు మరియు విద్యార్థులు కు  ఒక మంచి సదావకాశం**</u> .

***ఎవరైతే మీ పిల్లలకు సాంస్కృతిక మరియు అకడమిక్ విద్యను అందించాలని అనుకుంటున్నారో వారు మీ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరుచున్నాము.***

- <u>**అకడమిక్ క్రమశిక్షణ**</u> :

  - ప్రతి ఒక్క విద్యార్థి  సాంస్కృతిక మరియు అకడమిక్ విద్య కోర్సు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థి ఈ పాఠశాల లోనే ఉండాలి.
  - సాంస్కృతిక మరియు అకడమిక్ విద్యా సంవత్సరం మధ్యలో టి. సి. ఇవ్వడం జరగదు. (ఉదాహరణ : 7 వ తరగతి లో చేరితే డిగ్రీ  వరకు ఉండాలి.)
  - పాఠశాల ప్రాంగణంలో విద్యార్థి ఉండగా, క్రింది నియమాలు అనుసరించాలి. ఈ నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన నిర్వహణ అధికారి ద్వారా కఠినమైన క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుంది.
  - విద్యార్థి సంవత్సరం మధ్యలో పాఠశాల నుండి వెళ్లాలని నిర్ణయించుకుంటే ,బదిలీ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు, రూ 30,000/- పుస్తకాలు మరియు స్కూల్ రుసుములకు చెల్లించవలసి ఉంటుంది.

- <u>**వసతి క్రమశిక్షణ**</u> :

- పాఠశాల పరిధి లో ఏదైనా అసభ్య ప్రవర్తన లేదా సమ్మతించగూడని అభ్యాసాన్ని గుర్తించినట్లయితే విద్యార్థి అదే సంవత్సరంలో తొలగించబడవచ్చు. అటువంటి అన్ని విషయాలలో మేనేజ్మెంట్ నిర్ణయం తుదివిడత గా పరిగణించబడుతుంది.
- పాఠశాల కి విలువైన వస్తువులు ఏమి తీసుకు రాకూడదు . ఒక వేళ తీసుకువచ్చినట్లైతే  వెంటనే ఆ వస్తువులు తీసుకుని మరియు క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి .
- వసతి గృహంలో ఉల్లిపాయ మరియు వెల్లుల్లిపాయ నిషేధించబడిన పరిపూర్ణ  సాత్విక ఆహారం మాత్రమే లభించును.

- ప్రతి విద్యార్థి కి వ్యక్తిగత శుభ్రత మరియు పాఠశాల పరిశుభ్రత ను ఆశిస్తున్నాము.
- పాఠశాల ద్వారం వద్ద భద్రతా సిబ్బంది,సందర్శకుడి వస్తువులు తనిఖీ చేస్తారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి వస్తువులు అనుమతించబడవు.
- పాఠశాల ఆవరణ లో ఉంటున్న వార్డెన్ కి మరియు భద్రత సిబ్బంది కి ఫోన్ ల ద్వారా మరియు నగదు రూపేణా ఎటువంటి సందేశాలు జరుపరాదు . మీరు సంప్రదించవలసి వస్తే వాట్సప్ గ్రూప్ ల లో మాత్రమే సంప్రదించాలి .
- పాఠశాలలో చేరిన సమయంలో వారి తల్లిదండ్రులు నమోదు చేసిన చరవాణి లో మాట్లాడేందుకు 15 రోజులకు ఒకసారి విద్యార్థులు అనుమతించబడతారు. ఫోను నంబర్ లో ఏదైనా మార్పు జరిగినప్పుడు తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ కి తెలియజేయాలి.
- పాఠశాల లో కేవలం సాంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించాలి. లంగా ఓణీ, లంగా జాకెట్, యూనిఫామ్ లంగా ఓణీ, యోగాకు మాత్రమే సల్వార్ పైజామా వేసుకోవాలి.
- పాఠశాలలో సాంప్రదాయ దుస్తులు కాకుండా,గాజులు, బొట్టు,దండ, జడ వేసుకోవడం తప్పకుండా పాటించాలి.

**<u>విజిటింగ్ వేళ లు మరియు సెలవుల క్రమశిక్షణ</u>** :

- సూచించిన సెలవుదినాల్లో మాత్రమే,విద్యార్థులు తల్లిదండ్రులు లేదా అధికార వ్యక్తుల తో ఇంటికి పంపబడతారు.

- ఏదైనా సంధర్బం లో పాఠశాల లో నిర్ణీత సమయంలో హాజరు కాని ఎడల 1000/- జరిమానా చెల్లించాలి .

- అకడమిక్ విద్య పూర్తి అయ్యే లోపు 4 సార్లు మాత్రమే మేనేజ్మెంట్ అనుమతి తో తల్లిదండ్రులు హాజరు అవ్వాలి.

- విద్యా సంవత్సరములో, 4 సార్లు మాత్రమే తల్లితండ్రులు పాఠశాలకి వచ్చి తమ పిల్లలను చూడవచ్చు. అదికూడా యాజమాన్యం వద్ద ముందుగానే పర్మిషన్ తీసుకుని రావాలి. విసిటింగ్ సమయం 10:00AM - 12:00 noon లేదా 4:00 PM to 6:00 PM మాత్రమే. ఒకవేళ తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ని కలవాలి అంటే ముందుగా పర్మిషన్ సుకోవాలి.

- అకడమిక్ విద్య సంవత్సరం మొత్తం లో ఒకసారి మాత్రమే మేనేజ్మెంట్ శుభకార్యానికి అనుమతి ఇస్తారు .

- మేనేజ్మెంట్ యొక్క అనుమతి తో తల్లిదండ్రులు పాఠశాల యొక్క కార్యకలాపాల లో పాల్గొనవచ్చు .

- ➔ విద్య సంవత్సరం లో ఒకసారి మాత్రమే తల్లిదండ్రుల సమావేశం జరుగుతుంది.

**<u>వైద్య క్రమశిక్షణ</u>**

**<u>సాంప్రదాయ పాఠశాల కేవలం ఒక వసతి గృహం కాదు, ఇది పిల్లలకు ఒక ఇల్లులాగా, దేవాలయముగా ఉంటుంది</u>**

విద్యార్థిని పాఠశాలలో  జాయిన్ చేసేటప్పుడు,  పిల్లలదే కాకుండా కుటుంబం లోని వారి ఆరోగ్య ధ్రువీకరణ విషయాలు కూడా పాఠశాల వారికీ ఇవ్వాలి. అలానే విద్యార్థికి వాడే ఇంటి చిట్కాలను, ఇంటి వైద్యాన్ని కూడా ఒక కాగితం పైన వ్రాసి ఇవ్వాలి.

- ➔ వైద్యులు తల్లిదండ్రులు ఖచ్చితము గా విద్యార్థి యొక్క పూర్తి వైద్య చరిత్రను సమర్పించాలి.

**<u>రిపోర్టులు:</u>**

- ➔ మాస్టర్ హెల్త్ చెకప్,
- ➔ రక్తపరీక్ష (చెకప్ / హిమోగ్లోబిన్ / ప్లేటోలెట్స్కౌంట్),
- ➔ థైరాయిడ్పరీక్ష,
- ➔ మూత్రపరీక్ష,
- ➔ కంటిపరిక్ష (కంటిఅద్దాలు కలిగిన విద్యార్థుల విషయంలో, రెండు జతలుగా ఉండాలి),
- ➔ ఒక విద్యార్థికి హాస్టల్లో ఉండటానికి సరిపోయేటట్లు పేర్కొన్న అధికారి డాక్టరు నుండి వైద్యనివేదిక.

**<u>గమనిక :</u>**

- ➔ నియమ నిభం ధనాలు ఉల్లంఘన చేసినట్లైతే ఎవ్వరైనా శిక్షార్హులే.

ఏవేని సందేహాలకు సంప్రదించాల్సిన నెంబర్లు.

9500195021 /9490257605/ 8217563887.
Email: vedapatasalalakshmi@gmail.com
Web: www.sampradaya.org

Parents signature:

students Signature: